క్లుప్తంగా

పీజీటీ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని తెలంగాణ మైనారిటీ బాలుర పాఠశాలలో పీజీటీ బయాలజీ పోస్ట్ భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఎంఎస్సీ, బీఈడీ విద్యార్హత కలిగిన కనీసం ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. బోధన పూర్తిగా ఇంగ్లిష్‌లో ఉంటుందని, అభ్యర్థులు ఈ నెల 27 నుంచి 30 వరకు పాఠశాలలో దరఖాస్తులను అందజేయాలని సూచించారు.

సత్యవతి సంస్మరణ సభ

భద్రాచలంటౌన్: భద్రాచలం ఎమ్మెల్యేగా దివంగత మాజీ ముఖ్య మంత్రి వైయస్ఆర్ ప్రభుత్వంలో భద్రాద్రి అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి ఎనలేని కృషి చేశారని పలువురు వక్తలు కొనియాడారు. స్థానిక గిరిజన అభ్యుదయ భవన్‌లో గురువారం నిర్వహించిన భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి సంస్మరణ సభలో పలువురు నాయకులు పాల్గొని మాట్లాడారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేయడంలో తన మార్కును కనబరిచారని అన్నారు. అనంతరం సత్యవతి భర్త కుంజా ధర్మరావును పరామర్శించారు. భద్రాద్రి నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల అభివృద్ధికి ఆమె చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మల్లా సోమసుందర్, రవిందర్ నాయక్, శ్రీనివాస్ కుమార్ గిరిజన సంఘం నాయకులు చందా లింగయ్య, గొంది వెంకట రమణ సీపీఎం నాయకులు యలమంచి రవికుమార్, కుంజ శ్రీనివాస్ పాల్గొన్నారు.

గడపగడపకూ బీఆర్ఎస్

అశ్వాపురం: మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం గడప గడపకూ బీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రజలకు వివరించారు. ఇంటింటి ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి రేగా కాంతారావును గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, నాయకులు షేక్ నయీం, రాసాల రమేష్, శివ్వారపు డాక్టర్ బాబు, గాదె వెంకటేశ్వర్లు, జూపల్లి కిరణ్, జక్కుల సందీప్, రాయపూడి అశోక్, శివ, కాలువ విజయ్, సురేష్, రాజశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలకు బ్లాక్ బోర్డులు

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం గ్రామంలోని సీఎస్ఐ పాఠశాలకు బ్లాక్ బోర్డ్స్‌ను ఇదే గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న కొమరం సరోజిని, శ్రీనివాసరావు దంపతులు వితరణగా అందజేశారు. గురువారం రూ.3 వేలు విలువ గల బ్లాక్ బోర్డులను సీఎస్ఐ పాఠశాల హెచ్‌యం యేసురత్నంకు అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు షేక్ హుస్సేన్ అహ్మద్, మంగ రాజు, యేసు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం

అన్నపురెడ్డిపల్లి: మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఎంపీపీ సున్నం లలిత అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ సూచించారు. గ్రామాల్లోని సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, తక్షణ పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అన్నపూర్ణ, వైస్ ఎంపీపీ మామిళ్లపల్లి రామారావు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

దమ్మపేట: అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రెండవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్ మీరా కోరారు. గురువారం మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ మహా సభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం నాగుల్ మీరా మాట్లాడుతూ.. ఈ నెల 29, 30 తేదీల్లో హైదారాబాద్‌లో జరగనున్న ఏఐవైఎఫ్ మహాసభలకు అధిక సంఖ్యలో విద్యార్థులు, యువత హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో తంగెళ్లముడి శివ కృష్ణ, ధర్మ, లక్ష్మీనారాయణ, శివన్నారాయణ, సాయి, మురళీ, మణికంఠ పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) ద్వితీయ రాష్ట్ర మహాసభల పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆ సంఘం జిల్లా నాగుల్ మీరా ఆధ్వర్యంలో పోస్టర్లను విడుదల చేసి, అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 29, 30వ తేదీల్లో హైదారాబాద్‌లో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం ఏఐవైఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తుందని అన్నారు. తెలంగాణ ప్రజానీకం సీఎం కేసీఆర్‌ను గద్దె దింపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పగడాల అఖిల్, ఎస్‌డీ రఫీ, ఎండి.మున్నా, ఎండి.తహసీన్, ప్రేమ్‌కుమార్, షేక్ బాబు పాల్గొన్నారు.

శాంతియుత ఎన్నికలే లక్ష్యం

- వ్యూహం సిద్ధం చేసిన పోలీసులు
- వరుసగా బైండోవర్‌లు, భద్రతా చర్యలు
- రౌడీషీటర్లకు కౌన్సెలింగ్



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ (ఫైల్)

భద్రాచలంఅర్బన్: రానున్న అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా సాగాలన్న లక్ష్యంతో పోలీసు యంత్రాంగం ముందు జాగ్రత్తలు చేపట్టింది. భద్రాచలం పట్టణంలో సర్వే నిర్వహించి ఎన్నికల విధుల్లో ఉన్న రెవెన్యూ సిబ్బంది, పోలీసు యంత్రాంగం పూర్తి వివరాలు సేకరించింది. ఈ మేరకు రోజూ భద్రాచలం పట్టణంలో బైండోవర్లు కొనసాగుతున్నాయి. గత ఎన్నికల్లో ఓటర్లను భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురిచేయడం, మద్యం సరాఫరా వంటి కేసుల్లో ఉండి పోలీసుల రికార్డుల్లో ఉన్నవారిని బైండోవర్ చేస్తున్నారు. భద్రాచలం పట్టణంలో కొత్తగా సమస్యలు సృష్టించే అవకాశమున్న వారితో పాటు, రౌడీషీటర్లు, బెల్ట్ షాపుల నిర్వాహకులను బైండోవర్ చేస్తున్నారు.

రౌడీషీటర్ల కదలికలపై ఫోకస్..

భద్రాచలం పట్టణంలో సుమారు 20 మంది రౌడీషీటర్లు ఉన్నారు. దందాలు, బెదిరింపులు, హత్యలు, రౌడీయిజం, అక్రమ వ్యాపారాలు, అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్నారు. నేరాల తీవ్రత ఆధారంగా వారిపై పోలీసులు రౌడీషీట్ తెరిచారు. ఎన్నికలు, పండుగలు, గణేశ్ నవరాత్రోత్సవాల సందర్భంగా ముందస్తుగా వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించడం, బైండోవర్ చేయడం సాధారణం. భద్రాచలంలో నేరస్తుల సర్వే నిర్వహించినప్పుడు ఎన్నికల్లో నేరాలకు పాల్పడిన వారి వివరాలు సేకరించారు. తాజా ఫొటోలతో వారిపై నమోదైన నేరాలు, శిక్షలు, ప్రస్తుత జీవన విధానం, ప్రవర్తన కుటుంబ వివరాలు సేకరించి నేరాలను బట్టి కొత్తగా హిస్టరీ షీట్ పొందుపరుస్తున్నారు. ఇప్పటికే 20 మందిలో ఒకరు జైలులో ఉండగా, మిగిలిన 19 మందికి విడతల వారిగా భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, టౌన్ సీఐ నాగరాజు రెడ్డి స్థానిక ఏఎస్పీ కార్యాలయానికి పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. రానున్న రోజుల్లో గొడవలు, వివాదాలకు కారణమైన వారందరిని అరెస్టు చేయనున్నట్లు సమాచారం.

అల్లర్ల గ్రూపులపై ఉక్కుపాదం

ఎన్నికల సమయంలో మద్యం, డబ్బు, చీరలు, ఇతరత్రా వస్తువులు అందించి ఓటర్లను ప్రలోభ పెట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్న క్రమంలో వాటికి తెరదీసే వ్యక్తులపై పోలీసులు దృష్టి సారించారు. గతంలో అల్లర్లు, ఇతర కేసుల్లో పోలీసుల దృష్టికి వచ్చినవారికి కౌన్సెలింగ్ ఇస్తున్నారు. ఓటర్లపై ఏ రకంగానూ ప్రభావం చూపకుండా చర్యలు చేపడుతున్నారు.

వారిలో ఇప్పటికే భద్రాచలం పట్టణం నుంచి 100 మంది వరకు బైండోవర్ అయినట్లు సమాచారం. మిగిలిన వారిని త్వరితగతిన బైండోవర్ చేసేందుకు పోలీసులు సన్నాహాలు చేపట్టారు.

నేరస్తులపై నిఘా పెట్టాం..



ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రౌడీషీటర్లు, పాత నేరస్తులను భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటికే బైండోవర్ చేశాం. నేరుస్తుల కదలికలపై పోలీసుశాఖ నిరంతరం నిఘా పెడుతోంది. పటిష్ఠ భద్రత ఏర్పాటు చేస్తున్నాం.

– పరితోష్ పంకజ్, ఏఎస్పీ, భద్రాచలం

ముందు జాగ్రత్త చర్య



ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా నిర్వహించడంలో భాగంగా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాం. బెల్టుషాపుల నిర్వాహకులు, రౌడీషీటర్లు, గత ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసిన వారిని, గొడవలు, వివాదాలు సృష్టించే అవకాశం ఉన్నవారిని బైండోవర్ చేస్తున్నాం.

– పింగిళి, నాగరాజు రెడ్డి, టౌన్ సీఐ, భద్రాచలం

ఎలక్షన్ కోడ్‌తో తిప్పలు



నగదును స్వాధీనం చేసుకుంటున్న ఫ్లయింగ్ స్క్వాడ్ (ఫైల్)

మణుగూరురూరల్: మణుగూరు మండలంలో ఎలక్షన్ కోడ్ వల్ల సామాన్యులు బ్యాంక్ నుంచి అత్యవసర సమయంలో నగదును డ్రా చేసి తీసుకువెళ్లడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్న సమయంలో సింగరేణి కార్మికులకు లాభాల వాటా, బోనస్ రావడంతో బ్యాంకులకు వెళ్లి డబ్బులు తీసుకొస్తున్న క్రమంలో మణుగూరులో ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది వారిని పట్టుకుని నగదును సీజ్ చేస్తున్నారన్న ఆరోపణలు గట్టిగా వినబడుతున్నాయి. గత కొన్ని రోజుల కిందట ఓ ప్రైవేట్ బంగారు తనఖా కేంద్రంలో పని చేస్తున్న వ్యక్తి సుమారు రూ.6లక్షలను లావాదేవీల నిమిత్తం తీసుకెళ్తున్న క్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ పట్టుకుని నగదును సీజ్ చేశారు. ఈ రకంగా ఎన్నికల నిబంధనలు వల్ల సామాన్యుడు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. భారీ స్థాయిల్లో ఎటువంటి అనుమతి పత్రాలూ లేకుండా నగదును తీసుకువెళ్తే సీజ్ చేయాలన్న అంశం ఎన్నికల కమిషన్ పెడితే.. ఆ విషయాన్ని పక్కదోవన పెట్టి అధికారులు తమ ఇష్టానుసారంగా బ్యాంకుల నుంచి నగదు డ్రా చేసుకునేవారిని టార్గెట్ చేసుకుని కేసులు నమోదు చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. సామాన్యుడు తప్ప డబ్బు సీజ్ చేసిన వారిలో ఏ రాజకీయ నాయకుడూ లేడని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

సమస్యలను మేనిఫెస్టోలో చేర్చాలి

భద్రాచలంఅర్బన్: భద్రాచలం సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఏరియా హాస్పిటల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) కార్మికుల సమావేశం కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కో కన్వీనర్ మర్లపాటి రేణుక మాట్లాడుతూ.. రాష్ట్రంలో కార్మికుల సమస్యలు, డిమాండ్లను పార్టీలు తమ మేనిఫెస్టోలో చేర్చాలని, అప్పుడే కార్మికులు మద్దతు తెలియజేస్తామన్నారు. కనీస వేతన చట్టం ప్రకారం రూ.26,000 అమలు చేయాలని కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించేలా మేనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ నాయకులు గుడిపల్లి లక్ష్మీకాంత్, పి.సంతోష్, రమా, వెంకటరమణ, కుమారి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే ఫిర్యాదు



బూర్గంపాడు: సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ శ్రీలత తదితరులు

అశ్వాపురం: ఎన్నికల్లో ఓడిపోతామనే ఓటమీ భయంతోనే తెలంగాణలో ప్రజా సంక్షేమం కోసం అమలవుతున్న సంక్షేమ పథకాలు ఆపాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారని అశ్వాపురం జెడ్పీటీసీ సభ్యురాలు సూదిరెడ్డి సులక్షణ అన్నారు. అశ్వాపురంలో గురువారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలోనే ఆదర్శంగా తెలంగాణలో అమలవుతున్న రైతుబంధు, రైతుభీమా, కల్యాణలక్ష్మి, షాదిముబారక్, దళితబంధు, బీసీ బంధు, రుణమాఫీ పథకాలు ఆపాలని ఫిర్యాదు చేయడం వారి అనాలోచిత నిర్ణయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదుల వల్ల ఒరిగేది ఏమీ లేదని, సంక్షేమ పథకాల ఫలాలు అందుకున్న ప్రజలు ప్రతి ఇంటిలో ఉన్నారని అన్నారు. మరోవైపు, సంక్షేమ పథకాలు అడ్డుకునే రాక్షసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సంక్షేమ పథకాలు అపాలని రేవంత్‌రెడ్డి బృందం ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తీవ్రంగా ఖండించారు. సమావేశంలో వైస్‌ఎంపీపీ వీరభద్రం, దైదా నారాయణరెడ్డి, కందుల కృష్ణార్జున్‌రావు, బీఆర్ఎస్ నాయకులు ఈదర సత్యనారాయణ, చిలకా వెంకటరామయ్య, గద్దల రామకృష్ణ, రాసాల రమేష్, జూపల్లి కిరణ్, డాక్టర్ బాబు, జావీద్, నాయకులు పాల్గొన్నారు.

బూర్గంపాడు: పంటల పెట్టుబడుల కోసం రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధును నిలిపివేసేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్రలకు పాల్పడుతుందని జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, రైతుబంధు సమితి మండల కన్వీనర్ బిజ్జం శ్రీనివాసరెడ్డిలు అన్నారు. గురువారం నాగినేనిప్రోలులో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. రైతుబంధు నిలిపివేయాలని ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు ఫిర్యాదు చేయటం నీతిమాలిన చర్య అన్నారు. బీఆర్ఎస్‌కు రైతుల మద్దతు రోజురోజుకు పెరుగుతుండటంతో కాంగ్రెస్ నాయకులు నిరాశకు గురై ప్రభుత్వ పథకాలను నిలిపివేసేందుకు ఎన్నికల కమిషన్‌ను వాడుకుంటున్నారు. సమావేశంలో సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ భూక్యా శ్రావణి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పార్టీ మండల ఇన్‌చార్జ్ అన్వర్‌బాషా, యడమకంటి సుధాకర్‌రెడ్డి, దుప్పటి రమణ, యిమడాబత్తుని రామకృష్ణ, బుస్కాని నరేష్, కోట జయరాజు, సానికొమ్ము రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెం: ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలేదని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల సోమయ్య ఆరోపించారు. ఈ మేరకు ఆయన గురువారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యలయంలో విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రైతు బంధు నగదును రైతులకు అందకుండా నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల కమిషన్‌కు లేఖ రాయడాన్ని తీవ్రంగా ఖండించారు. అంతేకాకుండ అబద్ధపు హామీలు ఇచ్చుకుంటు ఆ పార్టీ నాయకులు ప్రచారం చేయడాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు. అనంతరం పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి పార్టీ మానిఫెస్టోను ప్రజలకు అందించారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్వార్టర్ల కేటాయింపునకు కౌన్సెలింగ్

మణుగూరుటౌన్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని కంపెనీ క్వార్టర్ల అలాట్‌మెంట్ ప్రక్రియ గురువారం ఎంవీటీసీ కార్యాలయంలో జరిగింది. 22 సీ–2 క్వార్టర్ల కేటాయింపు కోసం 68 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 34 మంది ఉద్యోగులు సీ–2 క్వార్టర్ కౌన్సెలింగ్‌లో పాల్గొనగా 22 మందికి క్వార్టర్లు కేటాయించారు. ఈ కార్యక్రమంలో అధికారులు వీసం కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, సలగల రమేశ్, సింగు శ్రీనివాస్, శైలజ, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అయ్యప్ప మాలధారణలు



భక్తులకు మాలధారణ చేస్తున్న కేరళ తంత్రి

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని శ్రీ హరిహర క్షేత్రంలో భక్తులు గురువారం భారీగా అయ్యప్ప స్వామి మాలధారణ చేశారు. ఉదయానే భక్తులు గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అయ్యప్ప ఆలయానికి చేరుకున్న తరువాత కేరళ తంత్రి అరుణ్ రామచంద్రన్ స్వామి ఆధ్వర్యంలో సుమారు 500 మందికి మాలధారణ చేశారు. దీంతో అయ్యప్ప ఆలయ పరిసరాలు అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమోగిపోయాయి. కార్యక్రమంలో పలువురు గురుస్వాములు పాల్గొన్నారు.

చేయూత ఫౌండేషన్ ఆర్థిక సాయం

మణుగూరురూరల్: మండల పరిధిలోని పగిడేరు గ్రామపంచాయితీ శాంతినగర్‌కు చెందిన చిట్టిమల్ల వీరమ్మ కుమారుడు నరాలకు సంబంధించిన వింత వ్యాధితో బాధపడుతున్నాడు. అతని వైద్య ఖర్చుల కోసం ఆ నిరుపేద కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతుంది. ఈ విషయం తెలుసుకున్న చేయూత ఫౌండేషన్ సభ్యులు గురువారం రూ.2వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు. బాధితుడికి తమ వంతు చిరు సహాయం అందించామని తెలిపారు. వింత వ్యాధితో బాధపడుతున్న బాధితుడి వైద్యానికి దాతలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ సభ్యులు మణికిరణ్, దామల్ల దయాకర్, కుంజా ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో అన్నదానం

మణుగూరురూరల్: మండలంలోని సాయినగర్‌లోని శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో సాయినాథుడికి గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అన్నదాతలు ఆబోతుల రమణ–మంగ కుటుంబసభ్యులు, ఇజ్జురోతు శంకర్‌రావు–సౌజన్య కుటుంబ సభ్యుల సహకారంతో ఆలయ కమిటీ వారు ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించి తరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి



మహాదేవపురం డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న డీపీఓ, ఎంపీడీఓ

దుమ్ముగూడెం: మండలంలోని పంచాయతీల్లో శానిటేషన్ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా పంచాయతి అధికారి లక్ష్మీరమాకాంత్ సూచించారు. గురువారం మండలంలోని తూరుబాక, ములకపాడు, మహాదేవపురం, ఆర్లగూడెం, లచ్చిగూడెం, మారాయిగూడెం గ్రామ పంచాయతీల్లో పర్యటించారు.

ఈ సందర్భంగా పంచాయతీల్లోని డంపింగ్ యార్డు నిర్వహణ, తడిపొడి చెత్త, శానిటేషన్ నిర్వహణ ప్రతి రోజు సవ్యంగా చేయాలని సూచనలు చేశారు. మారాయిగూడెం పంచాయతీలో రికార్డుల పరిశీలన చేపట్టారు. ఆయన వెంట ఎంపీడీఓ ముత్యాలరావు, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

అవకాశమిస్తే మరింత అభివృద్ధి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరురూరల్: త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. మండలంలోని సమితిసింగారం గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే రేగా కాంతారావు ఇంటింటికి తిరుగుతూ.. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత సమితిసింగారం గ్రామంలోని శ్రీకోదండ రామాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మేనిఫెస్టోలో కేసీఆర్ బీమా పథకం ప్రతీ ఇంటికి ధీమాగా మారబోతోందన్నారు. మహిళలకు నెలనెలా రూ.3వేలు ఇవ్వడంతో పాటు అన్నపూర్ణ పథకం కింద రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం, మహిళా సంఘాలను బలోపేతం, సౌభాగ్యలక్ష్మి పథకం మహిళలకు మేలు జరగనుందన్నారు. తనను ఎమ్మెల్యేగా మరోమారు గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పోశం నరసింహారావు, బీఆర్ఎస్ నాయకులు ముత్యంబాబు, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రైతులకు వ్యతిరేకం..

మణుగూరురూరల్: తెలంగాణ రాష్ట్ర రైతుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే.. పథకాలపై ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ రైతుల వ్యతిరేక పార్టీగా నిలిచిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. మండలంలోని తెలంగాణా భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాణిక్‌రావు ఠాక్రే, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డిలు కేంద్ర ఎన్నికల ఫిర్యాదు చేయడం సిగ్గు చేటన్నారు. కర్ణాటక తరహాలో ఇక్కడ కూడా కాంగ్రెస్ అరాచక పాలన సాగించేందుకు కాంగ్రెస్ నేతలు తెలంగాణ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారన్నారు. సమావేశంలో మణుగూరు జెడ్పీటీసీ పోశం నరసింహారావు, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షుడు ముత్యంబాబు, అడపా అప్పారావు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రామిడి రామిరెడ్డి, నియోజకవర్గ నాయకులు బుద్దరాజు నవీన్‌బాబు, యాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ముమ్మర ప్రచారం



కరకగూడెం: తాటిగూడెంలో నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

చర్ల: మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇర్పా శాంత, సీనియర్ నాయకులు బండారు రామకృష్ణ, చీమకుర్తి వీరభద్రం, చీమలమర్రి మురళీకృష్ణ, దేవభక్తుని రామకృష్ణ తదితరులు మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ముమ్మరంగా పర్యటిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రస్తుతం అధికారంలోకి వచ్చే అందించే ఆరు గ్యారెంటీలను వివరించారు. కార్యక్రమాలలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరకగూడెం: కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ముమ్మరంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాటిగూడెం గ్రామానికి చెందిన పలు కుటుంబాలు పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారిని పార్టీ కండువ కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో రోజురోజుకీ ఆదరణ పెరుగుతోందని పేర్కొన్నారు. రానున్నది కాంగ్రెస్ రాజ్యమేనని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దుమ్ము భరించలేక..



రోడ్డు ఊడ్చి, బకెట్‌లతో నీళ్లు చల్లుతున్న స్థానికులు

అశ్వారావుపేటరూరల్: జాతీయ రహదారిపై ఉన్న గుంతలను నాలుగు రోజుల క్రితం ఆ శాఖ అధికారులు తాత్కాలికంగా పూడ్చి వేశారు. స్థానిక రింగ్ రోడ్ సెంటర్, ఖమ్మం మార్గంలో ఉన్న గుంతల్లో మట్టి, తొలగించిన రోడ్డు వ్యర్థాలతో గుంతలను పూడ్చి వేసి చేతులు దులుపుకోగా, వాహనాల రాకపోకలతో పెద్ద ఎత్తున దుమ్ము, ధూళి వస్తోంది. భరించలేక స్థానికులు బకెట్‌లతో నీళ్లు చల్లుతున్నారు. అంతేకాదు గడ్డపారలతో దుబ్బను తొలగించి, చీపుర్లతో ఊడ్చివేస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో తామే చర్యలు చేపట్టాల్సి వస్తోందని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే గుంతలను తారుతో పూడ్చి వేయాలని వారంతా కోరుతున్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్‌డే



భద్రాచలంఅర్బన్: రక్తదానం చేస్తున్న ఏఎస్పీ పరితోష్ పంకజ్, సీఐ నాగరాజు రెడ్డి

భద్రాచలంఅర్బన్: ఒకప్పటి పోలీసులు ప్రాణత్యాగాల ఫలితమే అక్టోబర్ 21 న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) నిర్వహించడానికి కారణమని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా.. ఏఎస్పీ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. భద్రాచలం లో విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన కూడా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్ నుంచి పోలీస్ సిబ్బంది, ప్రజలు, ముఖ్యంగా భద్రాచలం పట్టణంలోని వివిధ వార్డులకు సంబంధించిన ప్రజలు, యువకులు, తదితరులు ఇలా 50 మందికి పైగా పాల్గొని రక్త శిబిరాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఏరియా ఆస్పత్రిలోని రక్తనిధి కేంద్రాన్ని ఆయన పరిశీలించి, ప్రజలకు ఎలా ఉపయోగపడుతాయి, ఎన్ని విధాలుగా రక్తాన్ని శుద్ధి చేస్తారు.. తదితర అంశాలను ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు. రక్తదానం చేసిన సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో టౌన్ సీఐ నాగరాజు రెడ్డి, టౌన్ ఎస్సైలు మధుప్రసాద్, పీవీఎన్ రావు, సిబ్బంది, బ్లడ్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు జిందా, కొప్పుల మురళి, తదితరులు పాల్గొన్నారు.

మణుగూరుటౌన్: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ మణుగూరు డీఎస్పీ రాఘవేందర్‌రావు ఆధ్వర్యంలో గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ...సమాజం కోసం దేశం కోసం రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసు అమరుల త్యాగాలను నిత్యం స్మరించుకోవాలన్నారు. తలసేమియా, కేన్సర్, హిమోఫీలియా, రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారు ఇతరత్రా జబ్బులతో బాధపడుతున్న వారికి ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని, అటువంటి వారి ప్రాణాలను కాపాడేందుకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రమాకాంత్, ఎస్సై రాజేశ్‌లు రక్తదానం చేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వైద్యులు శశిధర్, మధుసూదన్‌రావు, లయన్స్‌క్లబ్ సభ్యులు హరిబాబు, గంటా రమేశ్, ముత్యాలరావు, ఆకుమయ్య, నాగేశ్వరరావు, వనమా లక్ష్మీనారాయణ గుప్తా, ముస్కిన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్ తదితరులు పాల్గొన్నారు.